ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

- జగనన్న ఆరోగ్య సురక్షకు భారీగా తరలివచ్చిన ప్రజలు

ముత్తుకూరు : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. ముత్తుకూరు–3 సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని, ప్రసంగించారు. ఈ వైద్య శిబిరాల్లో అందజేసే మందులను సద్వినియోగం చేసుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం 452 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య నిపుణులు వారి సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ బూదూరు లక్ష్మి, నాయకులు లక్ష్మణరెడ్డి, సచివాలయ, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బిరదవోలులో..

పొదలకూరు : మండలంలోని బిరదవోలు ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంప్‌ను మంగళవారం నిర్వహించారు. పొదలకూరు కో–లొకేటెడ్ పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ రిషిత, డాక్టర్ కావ్యశ్రీల పర్యవేక్షణలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. హెల్ప్‌డెస్క్ ద్వారా క్యాంపునకు వచ్చిన రోగులను వలంటీర్లు, సిబ్బంది వైద్యనిపుణుల వద్దకు తీసుకెళ్లారు. ఇంటింటి సర్వేలో అందజేసిన టోకెన్ల ద్వారా వైద్యపరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలను కూడా నిర్వహించారు. అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహిస్తామని తెలియజేశారు. శిబిరంలో పొదలకూరు సీహెచ్‌సీ వైద్యనిపుణులు, సచివాలయ ఉద్యోగులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేదల వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ

తోటపల్లిగూడూరు : పేదల వైద్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు వైఎస్సార్‌సీపీ నేత కావల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. కోడూరు బిట్–2 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యసేవలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ శిబిరంలో మొత్తం 530 మంది వైద్య పరీక్షలను చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రత్యూష, ఈఓపీఆర్డీ నారాయణరెడ్డి, కోడూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి భానుప్రియ, వైస్ ఎంపీపీ చెరుకూరు శ్రీనివాసలునాయుడు, స్థానిక నేతలు మాచిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆగాల శ్రీనివాసులురెడ్డి, రొయ్యల రమణయ్య, బి.మురళి, వీరరాఘవులు పాల్గొన్నారు.

చెంతకే వైద్యసేవలు

మనుబోలు : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల చెంతకే వైద్యసేవలు అందుబాటులోకి వచ్చిందని సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు అన్నారు. మండలంలోని కాగితాలపూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్యులు సుబ్బరాజు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, ఆమని రోగులను పరీక్షించి మందులు అందజేశారు.

పోషకాహారంతో రక్తహీనతకు చెక్

పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతకు చెక్ పెట్టవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి తెలిపారు. సురక్ష వైద్య శిబిరం వద్ద అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారాన్ని ఇళ్లలోనే ఎలా తయారు చేసుకోవాలో వివరించారు. అనంతరం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రసాద్, ఏఓ రవికుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, రేష్మసోని, రాజేశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మనుబోలు : విద్యార్థినిని పరీక్షిస్తున్న వైద్యుడు



పొదలకూరు : రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్



పొదలకూరు : కర్ర సాయంతో శిబిరానికి హాజరైన వృద్ధురాలు



పొదలకూరు : రక్తపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది



తోటపల్లిగూడూరు : కోడూరులో..



ముత్తుకూరు : మందుల కిట్ అందజేత



మనుబోలు : పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సీడీపీఓ

క్లుప్తంగా

ఆంజనేయస్వామికి విశేష పూజలు



విశేషాలంకరణలో ఆంజనేయస్వామి

పొదలకూరు : పట్టణంలోని మారుతీనగర్‌లో ఉన్న వీర అభయాంజనేయస్వామికి అర్చకులు మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం ఆకుపూజ, అభిషేకాలు, పూజలు, సాయంత్రం పల్లకిసేవ గావించారు.

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ జిల్లా సదస్సు నేడు

నెల్లూరు (లీగల్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా సదస్సును నగరంలోని అనిల్ గార్డెన్స్‌లో బుధవారం సాయంత్రం ఆరుకు నిర్వహించనున్నామని లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జి రామిరెడ్డి రోజారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరుకానున్నారని చెప్పారు. కార్యక్రమానికి తరలిరావాలని కోరారు.

అవినీతి రహిత దేశంగా తీర్చిదిద్దాలి



నెల్లూరు (టౌన్): అవినీతి రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు అందరూ పాటుపడాలని ఏపీ జెన్‌కో విజిలెన్స్ డీఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏపీ జెన్‌కో విజిలెన్స్ వారోత్సవాలను పురస్కరించుకొని సే నో టు కరప్షన్.. కమిట్ టు ది నేషన్ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ముత్తుకూరు మండలంలోని డీఏవీ స్కూల్లో మంగళవారం నిర్వహించారు. ఏపీ ఎనర్జీ స్పెషల్ సీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెస్ రెడ్డి, ప్రిన్సిపల్ సతీష్‌చంద్ర, ఎస్సై తిరుపతిరావు, సెక్యూరిటీలు కిషోర్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలకు వినతి



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(పొగతోట): ఆర్టీసీ డ్రైవర్ బీఆర్ సింగ్‌పై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెంచలరావు, నాయుడు వెంకటస్వామి కోరారు. నగరంలోని ఎన్జీఓ హోమ్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. త్వరితగతిన స్పందించిన ఎస్పీ, కావలి సీఐ తదితరులకు కృతజ్ఞతలను తెలియజేశారు. పరారీలో ఉన్న వారిని సైతం త్వరగా అరెస్ట్ చేయాలని కోరారు. ఎన్జీఓ కోశాధికారి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడు ఆంజనేయవర్మ, రామకృష్ణ, కరుణమ్మ, మధు, శ్రీధర్, గిరిధర్, పెంచలయ్య, విజయకుమార్ పాల్గొన్నారు.

ఆళ్వార్‌దాస్‌కు ఘన నివాళి



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): మాజీ మంత్రి, వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు సుంకర ఆళ్వార్‌దాస్ జయంతిని నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకట్ల రఘురామ్ ముదిరాజ్ అధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. నలుబోలు బలరామయ్యానాయుడు, దద్దోలు రమణయ్యగౌడ్, వేలూరు రంగారావు, తిరుపతినాయుడు, రాఘవేంద్రశెట్టి, ఏకొల్లు రాఘవరెడ్డి, తలారి బాలసుధాకర్, పాబోలు సత్యం, అరిగెల సాయిరామ్ పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: పొదలకూరు రోడ్డులోని జెడ్పీ హైస్కూల్లోఆళ్వార్‌దాస్ జయంతిని జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వాకర్స్ డిప్యూటీ గవర్నర్ మెట్టు సుధాకర్‌రెడ్డి, ఖాజామస్తాన్, చెంచయ్య, రాజగోపాల్, కృష్ణయ్య, అనంతరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లురెడ్డి, వెంకటసుబ్బయ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. అమ్మవారి ఉత్సవం



ప్రత్యేకాలంకరణలో అమ్మవారు

మనుబోలు : మండల కేంద్రంలో దసరా ముగింపు ఉత్సవాన్ని సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు నేత్రపర్వంగా సాగింది. కోదండరామపురంలోని దేవాంగుల వీధి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి అర్చకుడు శ్రీనివాసులు శాస్త్రోక్తంగా అభిషేకాలు, పూజలు నిర్వహించి ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి చెంత ఉంచిన లడ్డూను వేలం వేయగా రూ.40 వేలకు పచ్చిపాల రామిరెడ్డి యూత్, అమ్మవారి మెడిలో వేసిన నగదు మాలను రూ.80 వేలకు నీలిశెట్టి సుమతి దక్కించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని ట్రాక్టర్‌పై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో విద్యుద్దీపాలతో ఏర్పాటు చేసి దేవతా ప్రతిమల, ఆర్చీలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల వెంట ఏర్పాటు చేసిన డిస్కో, తీన్‌మార్ బ్యాండ్, తప్పెట్లు, మంగళవాయిద్యాలు, విచిత్ర వేషధారణలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అడుగడుగునా గ్రామస్తులు అమ్మవారికి కొబ్బరికాయలు, పూలు, పండ్లు నైవేద్యంగా సమర్పించి మంగళ హారతులు పట్టారు. యువకులు బాణసంచా పేలుస్తూ ఉత్సవాల వెంట కేరింతలు కొట్టారు.

వేమిరెడ్డి సేవాగుణం అభినందనీయం



ట్రై సైకిళ్లు అందుకున్న వారితో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(బుచ్చిరెడ్డిపాళెం) : రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సేవాగుణం అభినందనీయమని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి దాతృత్వంలో అందించిన ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే ప్రసన్న అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పలువురు దివ్యాంగులు ట్రై సైకిళ్లు కావాలని విజ్ఞప్తి చేశారని, ఇందులో 100 మందికి పైగా బ్యాటరీ ట్రైసైకిళ్లను అందజేశామని తెలిపారు. మరో 25 మందికి ట్రై సైకిళ్లు కావాలని ఎంపీ వేమిరెడ్డిని కోరగా, రూ.35 వేలు విలువ చేసే బ్యాటరీ ట్రై సైకిళ్లను కొనుగోలు చేసి అందజేశారని వివరించారు. వీటికి మొత్తంగా రూ.8.75 లక్షలను వేమిరెడ్డి అందజేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఏపీఎల్‌డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, పార్టీ నేతలు మోర్ల మురళి, ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు టి.మల్లారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సతీష్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు షాహుల్, లలితారెడ్డితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత న్యాయ సహాయం

- సీనియర్ సివిల్ జడ్జి వాణి

ముత్తుకూరు : పేదలకు ఉచితంగా న్యాయ సహాయం చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి అన్నారు. ముత్తుకూరులోని గొల్లవీధి గిరిజనకాలనీలో మంగళవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి పాల్గొని, ప్రసంగించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకే కాకుండా నిరక్షరాస్యులు, దివ్యాంగులకు ఉచితంగా న్యాయ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. 1987లో ప్రభుత్వం న్యాయ సేవాధికార సంస్థ చట్టాన్ని రూపొందించిందన్నారు. కోర్టుల ద్వారా న్యాయం పొందాలంటే అధిక ఖర్చుతో పాటు జాప్యం కూడా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పేదలు వినియోగించుకోవాలన్నారు. పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి, చదువు చెప్పించాలని కోరారు. తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మణరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వాణి

వీఎస్‌యూలో ఐక్యతా దినోత్సవం



వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ పి.రామచంద్రారెడ్డి, తదితరులు

వెంకటాచలం : మండలంలోకి కాకుటూరు వద్ద నున్న వీఎస్‌యూలో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి వీఎస్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ పి.రామచంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ ఐక్యతా భావాన్ని పెంపొందించడంలో వల్లభ్‌భాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన జీవితాన్ని యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయానంద్ కుమార్‌బాబు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్‌శంకర్, డాక్టర్ కె.సునీత, విద్యా ప్రభాకర్, సాయిప్రసాద్‌రెడ్డి, సుజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత మన బాధ్యత

ముత్తుకూరు : జాతీయ సమైక్యత ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంపీపీ గండవరం సుగుణ, ఎంఈఓ మధుసూదన అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జన్మదినం, జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక సచివాలయంలో పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కులాలు, మతాలు, భాషలు ఎన్ని ఉన్నప్పటికీ దేశం, సమాజం సమైక్యంగా ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. సర్పంచ్ లక్ష్మి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..

పొదలకూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థుల చేత జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.విష్ణువర్ధన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్‌డీ నాహిద్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ సేవలు చిరస్మరణీయం

కొడవలూరు : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని హెచ్ఎం తాటిపర్తి వెంకటేశ్వర్లు కొనియాడారు. మండలంలోని వెంకన్నపురం ప్రాథమిక పాఠశాలలో వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి వేడుకను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఘనత సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయిని బి.శ్రీశైల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు వల్లభ్‌భాయ్ పటేల్

ఇందుకూరుపేట : భారతదేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఆదర్శప్రాయులు అని మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమ కో–కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆశ్రమంలో మంగళవారం పటేల్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో పల్లిపాడు ఆశ్రమంలో నేసిన ఖద్దరు వస్త్రాలను సర్దర్ తెప్పించుకునేవారని గుర్తుచేశారు. తొలుత పటేల్ చిత్రపటానికి, జాతిపిత గాంధీజీ, స్థలదాత పొణకా కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమ కమిటీ సభ్యుడు గణేశం సుమంత్‌రెడ్డి చిన్నారులకు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు గంపల మంజుల, ఆశ్రమ మేనేజర్ మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఏక్తా దివస్

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : రాష్ట్రీయ ఏక్తా దివస్ (సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి) సందర్భంగా మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమగ్రత, భద్రత విషయంలో పటేల్ ఎనలేని సేవలందించారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధీర్‌కుమార్, వేదవతి, నిర్మల, వేణు తదితరులు పాల్గొన్నారు.



ముత్తుకూరు : సర్దార్ పటేల్, భరతమాత చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న అధికారులు



పొదలకూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో..



ఇందుకూరుపేట : పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో..



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : ఐక్యతా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు




కొడవలూరు : వెంకన్నపురం ప్రాథమిక పాఠశాలలో..

పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శన

నెల్లూరు(వీఆర్సీసెంటర్): పాలస్తీనాకు సంఘీభావంగా నగరంలో ప్రదర్శనను రైతు కూలీ సంఘం, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. రైతు కూలీ సంఘ జిల్లా కార్యదర్శి సునీత, ఏఐఎఫ్టీయూ నేత లక్ష్మీరెడ్డి, రమణయ్య, సుబ్బరాయుడు, యానాదయ్య, శరవణ్, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం



వెంకటాద్రి (ఫైల్)

నెల్లూరు (లీగల్): నెల్లూరు బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది మన్నేపల్లి వెంకటాద్రి నవాబుపేట కుమ్మరివీధిలోని తన నివాసంలో సోమవారం రాత్రి మృతి చెందారు. ఈయన మృతికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుందరయ్యయాదవ్ సంతాపం తెలిపారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పేదలకు ప్లాట్లు ఇస్తే టీడీపీకి కడుపుమంట



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నేతలు

పొదలకూరు : జగనన్న కాలనీల్లో పేదలకు ప్లాట్లు ఇస్తే టీడీపీ నేతలకు కడుపుమంటగా ఉందని వైఎస్సార్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆ పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, జెడ్పీటీసీ తెనాలి నిర్మలమ్మ, పొదలకూరు ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మండలంలోని మరుపూరులో సర్వే నంబర్ 34లో 6.28 ఎకరాల భూమి డైగ్లాట్ ప్రకారం అనాధీనంగా ఉందని, రిజిస్టర్ ప్రకారం పాముల వెంకటసుబ్బయ్యకు 1.28 ఎకరాలు, కోటంరెడ్డి రామచంద్రయ్యకు ఐదెకరాలు దరఖాస్తు పట్టాలు మంజూరు చేసిఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ఈ భూమిలో వ్యవసాయం చేసుకోవాలని, అయితే ఈ భూములు అన్యాక్రాంతం కావడంతో పూర్వ తహసీల్దార్ వారి పట్టాలను రద్దు చేసినట్లు చెప్పారు. దీంతో పేదలందరికీ ఇళ్ల పథకంలో రద్దు చేసి భూమిలో 200 మందికి స్థలాలను మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే సదరు భూమిని ఆక్రమించిన పెత్తందారులు హైకోర్టును ఆశ్రయించారని, న్యాయస్థానం పరిశీలించి కేసును కొట్టివేసిందన్నారు. దీంతో పేదలు ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసుకున్నారని, అయితే టీడీపీకి చెందిన కలిచేటి శ్రీనివాసులు రెడ్డి వైఎస్సార్‌సీపీపై అభాండాలు వేస్తూ తన నుంచి భూమి లాక్కున్నట్లు ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందులో రాజకీయాలకు తావులేదని, నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే సదుద్దేశంతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రయత్నించినట్లు తెలిపారు. పార్టీ నేతలు మద్దిరెడ్డి రమణారెడ్డి, ఎం.శేఖర్‌బాబు, అంజాద్, ఖాదర్, ఎం.సతీష్‌రెడ్డి, డి.విజయభాస్కర్‌రెడ్డి, బి.భారతమ్మ పాల్గొన్నారు.